క్లుప్తంగా

బీసీ హాస్టళ్లలో సామర్థ్యం మేరకే ప్రవేశాలు



మాట్లాడుతున్న పి.శ్రీనివాసులు

కర్నూలు(అర్బన్): జిల్లాలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల్లో ఉన్న సౌకర్యాల మేరకే అడ్మిషన్లు తీసుకుంటున్నామని బీసీ హాస్టల్స్ హెచ్‌డబ్ల్యూటీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాసులు చెప్పారు. ఆయన గురువారం స్థానిక బీ క్యాంప్‌లోని బీసీ వసతి గృహాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈ ఏడాది జూన్ 20వ తేదీ వరకు ఒక్క అడ్మిషన్ కూడా తీసుకోలేదని, జిల్లా బీసీ సంక్షేమాధికారి నిర్వహించిన సమావేశంలో అకామిడేషన్‌ను బట్టి అడ్మిషన్లు తీసుకోవాలని చెప్పిన నేపథ్యంలో అడ్మిషన్లు తీసుకున్నామన్నారు. జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసలు అధికంగా ఉన్న నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ఆదోని, పత్తికొండ డివిజన్లలోని వసతి గృహాల్లో చేర్చడంతో ప్రవేశాలు పెరిగాయన్నారు. హాస్టళ్ల నిర్వహణకు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోయినా వార్డెన్లు సొంత డబ్బుతో పలు కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. అసోసియేషన్ నాయకులు విశ్వనాథరెడ్డి, అజీం, హారతి, ప్రమీలరాణి, మాదప్ప, రమేష్, ఎం శ్రీనివాసులు, రాజేశ్వరి, వెంకట ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో ఐదుగురికి అవార్డులు

కర్నూలు(అగ్రికల్చర్): విద్యుత్ శాఖలో వివిధ అంశాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే.సంతోష్‌రావు అభినందనలు తెలిపారు. గురువారం తిరుపతిలోని ఏపీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి ఐదుగురు అధికారులు సీఎండీ నుంచి అవార్డులు అందుకున్నారు. ఎస్‌ఓపీ నామ్స్ ప్రకారం ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించిన ఓబులేసు బెస్ట్ ఈఈ అవార్డు అందుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్‌ను గణనీయంగా తగ్గించడంలో ఆదోని డివిజన్ బెస్ట్‌గా నిలిచింది. దీంతో ఆదోని డీఈ రాజేష్ అవార్డు అందుకున్నారు. 100 శాతం విద్యుత్ బిల్లులు వసూలు చేసిన డోన్ డీఈ ప్రసాద్‌రెడ్డి, డెవలప్‌మెంట్ చార్జెస్ బుక్డ్ (అడిషినల్‌లోడ్)కు సంబంధించి డీఈ మురళీధర్‌బాబు, బెస్ట్ సెక్షన్ ఏఈ గా వినయ్‌కుమార్ అవార్డులు అందుకున్నారు.

డీసీఎంఎస్ ఉద్యోగికి అవార్డు

కర్నూలు(అగ్రికల్చర్): డిప్లొమా ఇన్ కోఆపరేటివ్ ట్రెనింగ్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్ (డీసీఎం అండ్ సీఏ) కోర్సులో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన డీసీఎంఎస్ ఉద్యోగి కే.దివ్యతులసిని జాయింట్ కలెక్టర్ నవ్య అభినందించారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జేసీ నవ్య చైర్‌పర్సన్ హోదాలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీసీఎంఎస్‌లో క్లర్క్‌గా పని చేస్తున్న దివ్యతులసి అనంతపురంలో నిర్వహించిన డీసీఎం అండ్ సీఏ కోర్సులో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విషయాన్ని డీసీఓ రామాంజనేయులు, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ రాజేష్ జేసీ దృష్టికి తెచ్చారు. దీంతో దివ్యతులసికి జ్ఞాపిక అందించి అభినందించారు. ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ కళ్యాణి పాల్గొన్నారు.

మాజీ సైనికులకు సత్కారం

కర్నూలు(అగ్రికల్చర్): దేశ భద్రత కోసం ప్రాణాలకు తెగించి సేవలందించిన మాజీ సైనికులను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. గురువారం కర్నూలు మండలం సూదిరెడ్డిపల్లి గ్రామంలోని సొసైటీ కార్యాలయంలో పీపీఎల్- జువారీ ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పసుపల పీఏసీఎస్ సీఈఓ మురళీధర్‌చౌదరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని మాజీ సైనికులు ఆవులపాటి కిరణ్‌కుమార్, బాలకృష్ణ యాదవ్‌లు ఆవిష్కరించారు. మాజీ సైనికులను సత్కరించారు. పీపీఎల్ ఎరువుల కంపెనీ ప్రతినిధి చరణ్‌బిస్స్ రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

కర్నూలు(హాస్పిటల్): 104 ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డీఎం రాజశేఖర్‌కు అందజేశారు. వారు మాట్లాడు తూ జిల్లాలో చాలా మందికి జాయినింగ్ లెట ర్స్ కూడా రాలేదని, ఏఈఎం, ఏసీఎంఎస్ ఉద్యోగులకు జాయినింగ్ లెటర్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఖాళీ గా ఉన్న డీఈఓ, డ్రైవర్ పోస్టులను భర్తీ చేయా లని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, కోశాధికారి చంద్రహాస్, నాయకులు ఇలియాస్ ఉన్నారు.

పంచమాంకాలు నాటక ప్రదర్శన

కర్నూలు కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని టీజీవీ కళాక్షేత్రంలో గురువారం ప్రదర్శించిన పంచమాంకాల పౌరాణిక నాటక సన్నివేశాలు అలరించాయి. హార్మోనిస్టు జయం రాజశేఖర్ రాజు కుటుంబ ఆర్థిక సహాయం కోసం శ్రీకృష్ణ రాయబారంలోని పడక సీన్, శ్రీకృష్ణ తులాభారంలోని రాయబారం, చింతామణి నాటకంలోని భవాని చింతామణి, గయోపాఖ్యానంలోని యుద్ధం సన్నివేశాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. టీజీవీ కళాక్షేత్రం తరుపున బాధిత కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అధ్యక్షులు పత్తి ఓబులయ్య అందజేశారు. కళాక్షేత్రం సభ్యులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్



జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ బిందు మాధవ్



జెండా వందనం చేస్తున్న సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్



డీపీఆర్ఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న డీడీ జయమ్మ తదితరులు



జిల్లా వినియోగదారుల కమిషన్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న అధ్యక్షుడు కిశోర్‌కుమార్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆరు గంటలకే చిన్నారులు జాతీయ జెండాలతో 'భారత్ మాతాకి జై' అంటూ నినాదాలు చేస్తూ ఆయా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల వీర గాథలను గుర్తు చేశారు. చిన్నారులు సాతంత్ర్య సమరయోధుల వేషధారణలో సందడి చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల విన్యాసాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



నగరపాలక కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మేయర్ బీవై రామయ్య. పాల్గొన్న కమిషనర్, కార్పొరేటర్లు

కర్నూలు అగ్రికల్చర్: జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో జాతీయ పతాకాన్ని అధికారి ఎన్.రామాంజనేయులు, సీఈఓ విజయకుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. అలాగే విద్యుత్ భవన్‌లో ఎస్ఈ ఉమాపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎంపిక శ్రేణి సెక్రటరీ గోవిందు, మార్కెటింగ్ శాఖ ఏడీ కార్యాలయంలో డీఈ సుబ్బారెడ్డి, వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయంలో డీఏఓ పీఎల్ వరలక్ష్మి, జిల్లా పశు వ్యాధి నిర్ధారణ కేంద్రంలో జేడీ డాక్టర్ శ్రీనివాస్, బహుళార్ధ పశువైద్యశాలలో డీడీ డాక్టర్ హేమంత్‌కుమార్, మత్స్యశాఖ కార్యాలయంలో జిల్లా అధికారి శ్యామలమ్మ, విజయ డెయిరీలో మేనేజర్ వివేకానంద, సి.క్యాంపు రైతుబజారులో ఎస్టేటు ఆఫీసర్ హరీష్‌కుమార్, కొత్తపేట రైతుబజారులో కళ్యాణి, అమీన్ అబ్బాస్‌నగర్ రైతుబజారులో జయలక్ష్మి, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, సంఘం అధ్యక్షుడు రంగారెడ్డితో కలసి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కర్నూలు(సెంట్రల్): రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో చైర్మన్, సభ్యులు లేకపోవడంతో ఇన్‌చార్జ్ కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.హనుమంతరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. కమిషన్ విభాగాధిపతులు జి.సునీత, బొగ్గరం తారక నరసింహకుమార్ పాల్గొన్నారు.

☛ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కె.బాబురావు ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం అన్నదానం చేశారు. సీపీఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, ఇందిరాగాంధీ కాలనీలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శాంతికుమార్, ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి చంద్రశేఖర్, ముజఫర్ నగర్ టి.నరసింహయ్య స్మారక గ్రంథాలయంలో సీపీఎం నాయకుడు సీహెచ్ సాయిబాబా జాతీయ జెండాను ఎగురవేశారు. జొహరాపురం షరీక్ కాలనీలో సీఐటీయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, అవాజ్, పీఎస్ఎం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

☛ ఆజాద్ చౌక్‌లో ఉన్న ఎస్‌డీపీఐ కార్యాలయం వద్ద ఆ పార్టీ ఎస్‌డబ్ల్యూసీ సభ్యుడు జహంగీర్ అహ్మద్ జాతీయజెండాను ఆవిష్కరించారు.



క్లస్టర్ యూనివర్సిటీలో జెండా వందనం చేస్తున్న వీసీ డీవీఆర్ సాయిగోపాల్

కర్నూలు: రేంజ్ క్యాంప్ కార్యాలయంలో డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా వందనం గావించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయ మేనేజర్ విజయరాజు, సీసీ రత్నప్రకాష్, ఆర్ఐ జావెద్ పాల్గొన్నారు.

☛ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ బిందుమాధవ్ జాతీయ పతాకావిష్కరణ చేసి జెండా వందనం గావించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. స్పెషల్ బ్రాంచ్ సీఐలు నాగరాజుయాదవ్, శ్రీనివాసరెడ్డి, ఎస్ఐలు మల్లికార్జున, రంగయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

☛ కర్నూలు సెబ్ స్టేషన్‌లో సూపరింటెండెంట్ రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఏఈఎస్ వినోద్‌కుమార్, సీఐలు రాజేంద్రప్రసాద్, నరసనాయుడు పాల్గొన్నారు.

☛ సమాచార పౌరసంబంధాల శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో డీడీ జయమ్మ, ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి, కర్నూలు అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామాంజినమ్మ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ కార్యాలయంలో డీఐజీ జి.కల్యాణి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య ఉద్యమ నేతల సేవలను స్మరించుకున్నారు.

☛ఏపీఎస్పీ కర్నూలు రెండవ బెటాలియన్ ఇన్‌చార్జ్ కమాండెంట్ ప్రభుకుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ సేవలందించిన సిబ్బంది ఆర్.వి.ప్రసాద్, సుందర్ రాజు, గోపాల్‌రెడ్డి, ప్రసాద్, రాము, లక్ష్మణ్ సింగ్, శివశంకర్‌రెడ్డి తదితరులకు సేవా పురస్కార్ ప్రశంసాపత్రాలను అందించారు. అలాగే ఎస్‌పీఎస్ స్కూల్‌లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ఎం బాషా, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు సిటీ: మైపర్ కాలేజీలో జరిగిన వేడుకల్లో డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, అకాడమిక్ డైరెక్టర్ స్టెల్లా సతీష్ జాతీయ జెండాను ఎగురవేశారు.



టౌన్ మోడల్ కాలేజీలో స్వాతంత్ర్య సమరయోధురాలు మద్దూరు చిన్నమ్మను సన్మానిస్తున్న సిబ్బంది

☛క్లస్టర్ యూనివర్సిటీలో నిర్వహించిన వేడుకల్లో వీసీడీవీఆర్ సాయిగోపాల్ జెండా వందనం చేశారు.

☛ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ ఎస్.రంగస్వామినాయక్, కేవీఆర్ మహిళా డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ వీవీఎస్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

☛ టౌన్ మోడల్ జూనియర్ కాలేజీలో స్వాతంత్ర్య సమరయోధురాలు మద్దూరి చిన్నమ్మను ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ సుంకన్న, డీవీఈఓ వై.పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

☛ మాధవీనగర్ రవీంద్ర స్కూల్, రెవెన్యూ కాలనీలోని రవీంద్ర టాలెంట్ స్కూళ్లలో నిర్వహించిన వేడుకల్లో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సైనికుడు కేవీ రమణ పాల్గొన్నారు.

☛ ఏక్యాంపు మాంటిస్సోరి స్కూల్‌లో వేడుకల్లో రాజ్యసభ మాజీ సభ్యుడు టీ.జీ వెంకటేష్ పాల్గొన్నారు.

☛ రిడ్జ్ స్కూల్‌లో సీఈఓ. గోపినాథ్, డీన్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు.

☛ కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ శంకర్ శర్మ, ప్రిన్సిపాల్ పాయల్ ప్రియదర్శిని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కోకో, వాలీబాల్ కోర్టులను ప్రారంభించారు.

☛ రవీంద్ర విద్యా సంస్థల్లో వ్యవస్థాపకుడు జి.పుల్లయ్య, రవీంద్ర ఐసీ స్కూల్‌లో అకడమిక్ అడ్వైజర్ మమతా మోహన్, రవీంద్ర విద్యానికేతన్‌లో వైస్ చైర్మెన్ జి.వంశీధర్, హైస్కూల్ విభాగంలో ఆచార్య జి.శశికుమార్ జెండా ఎగురవేశారు.

☛ రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో ప్రిన్సిపాల్ కేఈ శ్రీనివాసమూర్తి, జూనియర్ కాలేజీలో హెచ్ఓడీ జయలక్ష్మి, డిగ్రీ కాలేజీలో జ్యోతి, జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీలో ప్రిన్సిపాల్ సి.శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు.

☛ డాక్టర్స్‌కాలనీలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి జెండాను ఎగురవేశారు.

☛ ఎలుకూరు బంగ్లా నారాయణ స్కూల్‌లోని వేడుకల్లో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఏజీఎం రమేష్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. మాధవీనగర్ బ్రాంచ్‌లో మహమ్మద్ అల్తాఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.

☛ కేశవరెడ్డి విద్యాసంస్థల్లో జరిగిన వేడుకల్లో అధినేత ఎన్.కేశవరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

☛ ఓరియన్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో టీ.జీ.వీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కర్నూలు(అర్బన్): జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. జెడ్పీ సీఈఓ జీ.నాసరరెడ్డి, వివిధ విభాగాల పరిపాలనాధికారులు మురళీమోహన్‌రెడ్డి, రాంగోపాల్, జితేంద్ర, బసవశేఖర్, సరస్వతమ్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

☛ కార్మిక శాఖ కార్యాలయంలో జాతీయ జెండాను జాయింట్ కమిషనర్ ఎం.బాలునాయక్ ఆవిష్కరించారు.డిప్యూటీ కమిషనర్ కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

☛ మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను సంఘం గౌరవాధ్యక్షుడు పి.శేషిరెడ్డి ఆవిష్కరించారు. కెప్టెన్ బాషా, అధ్యక్షుడు నర్రా పేరయ్య, కోశాధికారి నజీర్ అహమ్మద్, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, సలహాదారు గడ్డం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

☛ దివ్యాంగ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సంఘం ప్రధాన కార్యదర్శి కే.కృష్ణుడు, ఎం.గ్రేస్ సెబాస్టియన్, ఆర్.పార్థసారథి, బి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

☛ బిర్లాగేట్ పోస్టాఫీసులో నిర్వహించిన వేడుకల్లో బీ క్యాంప్ పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్.నాగరాజునాయక్, పోస్టుమాస్టర్ భానుప్రకాష్, లక్ష్మానాయక్, రాజకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు (టౌన్): స్థానిక నగరపాలకలో మేయర్ బీవై రామయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు కమిషనర్ రామలింగేశ్వర్‌తో కలిసి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎంఈ షాకీర్, డీసీపీ సంధ్యారాణి, మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

☛ పాతబస్తీలోని చారిత్రక కట్టడమైన గుమ్మజ్‌లో మేయర్ బీవై రామయ్య, కార్పొరేటర్ యూనుస్‌బాషా చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి వారికి తినిపించారు. ప్రకాష్‌నగర్‌లోని అంబికా శిశు కేంద్రంలో వేడుకల్లో నగరపాలక కమిషనర్ రామలింగేశ్వర్ పాల్గొన్నారు. జిల్లా గనులు,భూగర్భ శాఖ కార్యాలయంలో ఉపసంచాలకులు రాజశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

☛ నగరంలోని జుబేర్ మౌలానా సమ్మద్ మజీద్, మదరసాలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు.

కర్నూలు (లీగల్): జిల్లా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార కమిషన్‌లో అధ్యక్షుడు కె.కిశోర్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేయగా సభ్యులు ఎస్.నారాయణరెడ్డి, నసీమా, సిబ్బంది పాల్గొన్నారు.

☛ రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్‌లో న్యాయమూర్తి జి.భూపాల్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

☛ స్థానిక ప్రసూన న్యాయ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శివాజీరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు కల్చరల్: రాయలసీమ విశ్వవిద్యాలయంలో జరిగిన వేడుకల్లో వీసీ ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సీడీసీ డీన్ ఆచార్య సీవీ కృష్ణారెడ్డి, ఆచార్యులు ఎన్.నరసింహులు, పీవీ సుందరానంద్, సి.విశ్వనాథరెడ్డి, భరత్‌కుమార్, హరిప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

☛ డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయంలో వీసీ ప్రొఫెసర్ పి.ఎస్.షావలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వర్సిటీ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జహనారా, వెంకటప్ప, పాల్ కృపాకర్ పాల్గొన్నారు.

☛ ప్రకాష్ నగర్, అంబికా శిశు కేంద్రంలో జరిగిన వేడుకల్లో నగరపాలక సంస్థ కమిషనర్ పి.రామలింగేశ్వర్, ఆపోపా చీఫ్ కన్వీనర్ ఎం.నాగేశ్వరరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అంబికా శిశు కేంద్రం డైరెక్టర్ బిందుషా పాల్గొన్నారు.

☛ కర్నూలు జోన్ అటవీ శాఖ సంరక్షణాధికారి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ పి.రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా అటవీశాఖాధికారి శ్యామ ల, ఎఫ్ఆర్‌వోలు, బీట, ఏబీటలు పాల్గొన్నారు.

☛ రోటరీ క్లబ్ గ్రేటర్ కర్నూలు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్‌లోని ఎంపీపీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో టీఎస్ విజయ్‌కుమార్, నాగప్రసాద్, శిరీషా, హెచ్ఎం కాంతరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

☛ విజ్ఞాన పీఠంలో జరిగిన కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పీఎంసీ చైర్మన్ కె.మద్దిలేటి, వైస్‌చైర్మన్ అనసూయమ్మ, హెచ్ఎం వ్యాసరాజ్ తదితరులు శాంతి కపోతాలను ఎగుర వేశారు.

పేదరికాన్ని రూపుమాపేందుకు కృషి



జెండా వందనం చేస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా

కర్నూలు(సెంట్రల్): స్వాతంత్ర్య ఫలాలను సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు అందించి పేదరికాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా ప్రభుత్వాధికారులకు సూచించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. అలాగే కలెక్టరేట్‌పైన జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. జేసీ డాక్టర్ బి.నవ్య, డీఆర్వో కె.మధుసూదన్‌రావు, ఏఓ రాజేశ్వరి పాల్గొన్నారు.



ఆర్‌యూలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ఎన్‌టీకే నాయక్



ఉర్దూ విశ్వవిద్యాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న వీసీ పి.ఎస్.షావలి, రిజిస్ట్రార్



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎల్.భాస్కర్



హెచ్‌ఆర్‌సీలో జెండా వందనం చేస్తున్న ఇన్‌చార్జ్ కార్యదర్శి పి.హనుమంతరెడ్డి



మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న శేషిరెడ్డి తదితరులు



జెండా వందనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కర్నూలు మెడికల్ కాలేజీలో వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ, అధికారులు



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఇన్‌చార్జ్ కమాండెంట్ ప్రభుకుమార్

విద్యుత్ షాక్‌తో మున్సిపల్ కార్మికుడి మృతి



దేవదాసు (ఫైల్)

కర్నూలు (టౌన్): విధి నిర్వహణలో విద్యుత్ షాక్‌కు గురై నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికుడు మృతి చెందాడు. నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం పార్కు డివిజన్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి దేవదాసు (51) పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే బుధవారం రాజ్‌విహార్ సెంటర్‌లోని అంబేడ్కర్ భవన్ ఎదురుగా ఉన్న డివైడర్ల మధ్య మొక్కలకు నీళ్లు పట్టేందుకు వెళ్లాడు. అయితే అక్కడే డెకరేషన్ లైట్ల కోసం విద్యుత్ వైర్లు ఉన్న విషయం తెలియక నీళ్లు పట్టడంతో షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఘటనపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సెలవు ఉండటంతో శుక్రవారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తారని మున్సిపల్ కార్యాలయ కార్మిక వర్గాలు తెలియజేశాయి. నగరపాలక ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, ఎ లక్ట్రికల్ విభాగం సిబ్బంది నిర్లక్ష్యం వల్లే నిండు ప్రాణం బలి తీసుకుందని కార్మికులు ఆరోపిస్తున్నా రు.

నేడు పార్కు డివిజన్ కార్మికుల విధుల బహిష్కరణ

నగరపాలక ఇంజినీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యం వల్లే మున్సిపల్ కార్మికుడు దేవదాసు మృతి చెందినట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు ఆరోపించారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పెద్దాసుపత్రిలో సబ్‌స్టేషన్ ప్రారంభం



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల డయాగ్నోస్టిక్ బ్లాక్ వద్ద గురువారం 500 కేవీఏ సబ్‌స్టేషన్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సబ్‌స్టేషన్ వల్ల కొత్తగా 3 ఎక్స్‌రే మిషన్లు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ మిషన్, బయోకెమికల్ పెథలాజికల్ మిషన్లకు కరెంటు సమస్య నుంచి విముక్తి కలిగిందన్నారు. ఆసుపత్రిలో అత్యవసర సేవలకు, క్రిటికల్ కేర్ బ్లాక్, డయాగ్నోస్టిక్ బ్లాక్‌లకు నిరంతర విద్యుత్ సరఫరా అవుతుందని చెప్పారు. తద్వారా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ హేమనళిని, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ శివకుమార్, ఏఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, ఎలక్ట్రికల్ ఇంజినీర్ శివలింగం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీఎస్పీ రెండో పటాలానికి అవార్డు



సీఎం చేతుల మీదుగా బెస్ట్ కంటింజెంట్ అవార్డును అందుకుంటున్న రెండో పటాలం సిబ్బంది

కర్నూలు: అమరావతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏపీఎస్పీ కర్నూలు రెండో పటాలానికి బెస్ట్ కంటింజెంట్ అవార్డు దక్కింది. కవాతు ప్రదర్శనలో పటాలం సిబ్బంది పాల్గొని ప్రతిభ కనపరచినందుకు గాను పటాలం బృందాన్ని ద్వితీయ స్థానానికి ఎంపిక చేశారు. కవాతులో పాల్గొన్న సిబ్బంది సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. పటాలం ఇన్‌చార్జ్ కమాండెంట్ ప్రభుకుమార్ వారిని అభినందించారు.

అనంతపురం వాసి మృతదేహం లభ్యం

కర్నూలు: కర్నూలు శివారులోని ఔటర్ రింగ్ రోడ్డులోని టిడ్కో ఇళ్లకు సమీపంలో కాదంబరి టౌన్‌షిప్ వద్ద అనంతపురం వాసి మద్దిలేటి గారి నాగభూషణం (45) మృతదేహం లభ్యమైంది. గురువారం ఉదయం స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కర్నూలు అర్బన్ తాలూకా సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడ పడవేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడు అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం ఆవులపల్లికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఫోన్ ద్వారా అతని కుటుంబ సభ్యులకు సమాచారం చేయవేయగా తల్లి చౌడమ్మ కర్నూలుకు చేరుకున్నారు. మృతుని తల వెనుకభాగంలో బలమైన గాయాలు ఉన్నాయి. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ శ్రీధర్ తెలిపారు.

అలరించిన హిందీ పాటల విభావరి

కర్నూలు కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆర్ఆర్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో 'ఆజాదీ కా జాన్ హోగా - ఆజ్‌కి షామ్ దోస్తాన్ కే నామ్' పేరుతో నిర్వహించిన హిందీ పాటల సంగీత విభావరి అలరించింది. నిర్వాహకులు, గాయకులు రాణి, అర్షద్, అమర్, చాంద్ బాషా, విక్టర్‌జయపాల్, సోమదత్త పాడిన హిందీ పాటలు ఆకట్టుకున్నాయి.

ట్రాఫిక్ సీఐగా మన్సూరుద్దీన్



మన్సూరుద్దీన్

కర్నూలు: కర్నూలు ట్రాఫిక్ సీఐగా నియమితులైన మన్సూరుద్దీన్ విధుల్లో చేరారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడున్న గౌతమి కర్నూలు శివారులోని జగన్నాథగట్టుపై ఉన్న పోలీసు శిక్షణా కేంద్రం (డీటీసీ)కి బదిలీ చేసి వీఆర్‌లో ఉన్న మన్సూరుద్దీన్‌ను కర్నూలు ట్రాఫిక్‌కు నియమించడంతో ఆయన గురువారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు.